టోకెన్ సమ్మె విజయవంతం చేయాలి

• ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య


మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న నాలుగు కోడ్‌లను వ్యతిరేకిస్తూ వచ్చేనెల 20న నిర్వహించే దేశవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికవర్గం తమ హక్కులను సాధించేందుకు అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే నేడు కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. సింగరేణిలో కూడా దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోషం, మాదన మహేశ్, రంగు శ్రీనివాస్, సతీశ్‌బాబు, సాయన్న పాల్గొన్నారు.

క్లుప్తంగా

పనుల్లో వేగం పెంచాలి


పనులు పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ పరిధిలోని చందపల్లి, రాంపల్లి రోడ్‌లో చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద కనీస వసతుల కల్పన పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆదేశించారు. శుక్రవారం పనులను ఏఈ సతీశ్, టీపీవో వినయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాముడుతో కలిసి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ



తనిఖీ చేస్తున్న ఏసీపీ రమేశ్

రామగిరి: మండలం కేంద్రంలోని సెంటినరికాలనీ వాణి పాఠశాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



ఎలిగేడు: మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి యూపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గంధ్ర రవీందర్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఆయనను సన్మానించారు. ఎంఈవో నరేంద్రచారి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పచ్చదనంపై అవగాహన ర్యాలీ

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం, మాదక ద్రవ్యాల మీద శుక్రవారం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోజులుగా జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–2, 3 క్యాంపులో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 2, 3 ప్రోగ్రాం ఆఫీసర్లు నరేశ్, కిరణ్మయి, సురేశ్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీదేవర కొలుపు ఉత్సవాలు



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో లక్ష్మీదేవర కొలుపు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం దేవతామూర్తులను ప్రత్యేక పూజారులు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా ఇంటింటికీ తీసుకెళ్లారు. మంగళహారతులతో ఆహ్వానించి చీర, సారె, ఒడి బియ్యం కానుకలు సమర్పించారు.

ఏఐ రోబోటిక్ వర్క్‌షాప్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు శుక్రవారం రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ)పై అవగాహన కల్పించేందుకు బాట్‌లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. రోబోటిక్స్ ఫిలాసఫీ, ప్రైమరీ సర్క్యూట్ తయారీ, ప్రోగ్రామింగ్ ఆవిష్కరణలపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, ఎండీ సంతోష్‌కుమార్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు చెల్లించాలి

సుల్తానాబాద్: మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు నాలుగు నెలల నుంచి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవునూరి సతీశ్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. మల్టీపర్పస్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించేలా చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు ఆషాడం ముఖేశ్ ఉన్నారు.

న్యాయవాదుల దీక్షా శిబిరానికి సంఘీభావం


మాట్లాడుతున్న కోరుకంటి చందర్

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లోని చంపాపేటలో ఇజ్రాయిల్ అనే న్యాయవాది హత్యకు నిరసనగా 3రోజులుగా గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఫోన్‌లో కాంగ్రెస్ రామగుండం లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ద్వారా సంఘీభావం తెలిపారు. న్యాయవాదుల సమస్యలను, డిమాండ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకుడు కౌశిక హరి, సీపీఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్, కనకరాజు, కాంగ్రెస్ నాయకులు పెద్దెల్లి ప్రకాశ్, తేజస్విని శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు మద్దతు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, సభ్యులు గోసిక ప్రకాశ్, చెలికల పద్మజ, కోసన శ్రీనివాసరావు, రాకం దామోదర్, పులిపాక ప్రవీణ్‌కుమార్, ఇరుగురాల మహేందర్, సంతోష్, లింగస్వామి, ఉమర్, జూపాక వెంకట్, చేద చక్రపాణి, సిరిగ సంజయ్‌కుమార్, పంగ శంకర్, చంద్రశేఖర్, చందాల శైలజ, వేల్పుల మురళీధర్‌యాదవ్, ఎంచర్ల మహేశ్ పాల్గొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న కర్రె సంజీవరెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని సెయింట్ ఆన్స్ పాఠశాల యజమాన్యం హనుమాన్ మాలధారణ వేసుకున్న విద్యార్థిని స్కూల్ నుంచి బయటకు పంపించి మానసిక వేదనకు గురిచేసిందని వెంటనే ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పార్టీ నాయకులు కడారి అశోక్‌రావు, సదానందం, శ్రీనివాసరావు, పర్శ సమ్మయ్య, నర్సింగం, మహేందర్, ప్రదీప్, రమేశ్, నారాయణస్వామి, తిరుపతి, నిర్మల, సాయి, కుమార్ ఉన్నారు.

నేడు మంథనిలో సమీకృత భవనాలకు శంకుస్థాపన

మంథని: నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంథనిలోని ఆర్డీవో కార్యాలయం వద్ద రూ.4.5 కోట్లతో సమీకృత భవనాల (ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆఫీసెస్ కాంప్లెక్స్) సముదాయానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.30లక్షలతో ఆధునీకరించిన పనులను మంత్రి ప్రారంభిస్తారు. కమాన్‌పూర్‌లో రూ.50లక్షలతో చేపట్టే తహసీల్దార్ భవనానికి శంకుస్థాపన, రామగిరి, ముత్తారం మండలాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం మహదేవ్‌పూర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.

బీటెక్ ఫస్టియర్ ఫలితాల్లో ‘ట్రినిటి’ విద్యార్థుల సత్తా


అభినందిస్తున్న చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి ఇంజనీరింగ్ విద్యార్థులు బీటెక్ ఫస్టియర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. సుప్రియ, నిఖిత, వరుణ, శివాణి, అశ్విత, లత, సమీరా, రోమైసా తదితర విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఆయన శుక్రవారం తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ అశోక్, ప్రిన్సిపాల్ మణిగణేశన్, సురేశ్, పద్మిని, శ్రీనివాస్, మహేందర్, కిషన్, రామ్మూర్తి, వెంకటస్వామి, అనిత, రాజిరెడ్డి, చొప్పరి వంశీ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సంక్షిప్త వార్తలు

• **పనులు పూర్తి చేయాలి**

రామగుండం: కార్పొరేషన్ 22వ డివిజన్ రామగుండం పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ కౌశిక లత కోరారు. శుక్రవారం కార్పొరేషన్ ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ప్రధాన డ్రైనేజీ నిర్మాణం, రాంనగర్, మహబూబ్‌బస్తీ, ఇందిరానగర్, అయోధ్యనగర్, భీమయ్యకాలనీల్లో అంతర్గత రహదారులు, సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులు పూర్తి చేయాలని విన్నవించారు. కుక్క గంగాప్రసాద్, రవి ఉన్నారు.

• **సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలి**

రామగుండం: హైందవ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని, ఇందులో భాగంగానే నూతన తెలుగు సంవత్సరాది వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బుసిపాక సంతోష్ మహారాజ్ అన్నారు. శుక్రవారం రామగుండం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతీ కుటుంబం, యువత హైందవ సంస్కృతిని పాటిస్తూ పరిరక్షించాలని కోరారు.

• **అంతర్గాం జంక్షన్‌లో చలివేంద్రం ఏర్పాటు**

రామగుండం: అంతర్గాం జంక్షన్‌లో వేసవికాలం దృష్ట్యా శుక్రవారం అబ్దుల్‌కలాం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రస్టు గౌరవ అధ్యక్షుడు, అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ అంగోతు రవినాయక్, గరిమెళ్ల సాయికిరణ్, కోల ప్రణీత్‌గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ సతీశ్‌రావు, ఆర్ఐలు శ్రీమాన్, రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసగంటి సత్యనారాయణ ఉన్నారు.

• **కార్పొరేషన్‌లో విలీనం చేయొద్దు**

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేయొద్దని బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద సమ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 2014 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆధికారంలోకి వస్తే సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని చెప్పిన శ్రీధర్‌బాబు ఇప్పుడు అసెంబ్లీలో వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీని కార్పొరేషన్‌లో విలీనం చేస్తామని ప్రస్తావన తీసుకువచ్చారన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. గ్రామ సమీపంలో ఉన్న ఆర్జీ–2 ఓసీపీ–3 ప్రాజెక్టుతో వచ్చే దుమ్ము, బ్లాస్టింగ్‌లతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంకట్రావుపల్లి గ్రామాన్ని సింగరేణి వారికి అప్పగించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించేలా మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు.

• **రేషన్ బియ్యం పట్టివేత**

మంథని: మండలంలోని భట్టుపల్లి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా 12క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. అనుమతి లేకుండా బియ్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహన డ్రైవర్‌ను విచారించగా మండలంలోని అడవిసోమన్‌పల్లికి చెందిన నర్సయ్య అని తెలిపాడు. అదే గ్రామానికి చెందిన మహేశ్ బియ్యాన్ని మహారాష్ట్రలోని సిరోంచకు తరలిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• **కాంట్రాక్టు కార్మికులకు వీడీఏ పెంపు**

జ్యోతినగర్: కాంట్రాక్టు కార్మికులకు వేరియేబుల్ డియర్‌నెస్ అలవెన్స్(వీడీఏ) పెంపు ఉత్తర్వులు విడుదలైనట్లు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.రామాచారి శుక్రవారం తెలిపారు. భారత కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ చీఫ్ లేబర్ కమిషనర్ కె.శేఖర్ ఉత్తర్వులు విడుదల చేసినట్లు చెప్పారు. కొత్త వీడీఏ పెంపుతో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, రైల్వే, హెచ్‌పీసీఎల్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అలవెన్సు పెంపు ఏప్రిల్ నుంచి వేతనంలో జమ అవుతుందన్నారు.

• **రెడ్డిసంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు**

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది రోజు ఆదివారం సాయంత్రం 5గంటలకు స్థానిక శారదానగర్‌లోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఈద జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

• **అంబేడ్కర్ యువజన సంఘం కార్యవర్గం**

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురికాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆరుముళ్ళ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా మోతే సురేశ్, కోశాధికారిగా బచ్చల రాజు, ఉపాధ్యక్షులుగా రాచపల్లి శ్రీనివాస్, బొల్లి అబ్రాహాము, వర్కింగ్ ప్రెసిడెంట్ అంతడుపుల రవి, జాయింట్ సెక్రటరీ సంగెం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు


పుష్పగుచ్ఛం ఇస్తున్న వడ్డేపల్లి రాంచందర్

గోదావరిఖని: కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ శుక్రవారం ఢిల్లీలో కలిశారు. మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలకు శాశ్వత గృహాల నిర్మాణానికి వీలు కల్పించాలని కోరారు.

మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీయొద్దు

పెద్దపల్లిరూరల్: జిల్లాకు చెందిన ముదిరాజ్ కులస్తులు చేపలు పట్టి జీవనం సాగిస్తుండగా, అక్కడక్కడా ఇతర కులస్తులు దౌర్జన్యంగా చేపలు పట్టుకుంటూ మత్స్యకార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని జిల్లా మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం జిల్లా సంఘం సర్వసభ్య సమావేశంలో జిల్లా మత్స్యశాఖ ఇన్‌చార్జి అధికారి నరేశ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న చేపపిల్లల సంఖ్యను పెంచాలని కోరారు. సమావేశంలో వైస్‌చైర్మన్ బొజ్జ సారయ్య, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఖరారు

పెద్దపల్లిరూరల్: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీని ఖరారు చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ఆర్ల సందీప్, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల ప్రశాంత్ ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా బందెల రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా మామిడిపల్లి అరవింద్, కమిటీ సభ్యులుగా ఆదిత్య, రాజు, మణిరత్నం, అభిరాం, శివ ఎన్నికయ్యారని తెలిపారు.

సీఐటీయూ జాతీయ మహాసభలు ప్రారంభం

గోదావరిఖని: జార్ఖండ్‌లోని రాంచీలో సీఐటీయూ అనుబంధ ఏఐసీడబ్ల్యూఎఫ్ 11వ మహాసభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అమరవీరుల జెండా ఆవిష్కరణలో సభలు ప్రారంభించారు. మరో రెండు రోజుల పాటు సభలు కొనసాగనున్నాయి. సింగరేణి తరపున సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు హాజరయ్యారు.

పాలీసెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

గోదావరిఖని: సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో ఉన్న మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు పాలీసెట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆర్జీ–1జీఎం లలిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పాలీసెట్ ప్రవేశ పరీక్షకు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ పాలిటెక్నిక్ నోటిఫికేషన్–2025 జారీచేసినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్, ఇతర విభాగాల్లో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు పాలీసెట్ రాయాలని సూచించారు. నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 13న పరీక్షలు నిర్వహించి జూన్‌లో పరీక్ష ఫలితాలు ప్రకటిస్తారన్నారు. సింగరేణి ఇంజనీరింగ్ కళాశాలలో 50శాతం సీట్లు ఓపెన్‌గా, 50శాతం సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కేటాయించనున్నట్లు జీఎం వెల్లడించారు.

‘ఆదర్శ’లో ఆదిష్కార్–2025 వేడుకలు


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోని ఆదర్శ (మోడల్) విద్యాలయంలో శుక్రవారం ఆదిష్కార్–2025 పేరుతో వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా హాజరైన అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్, మండల విద్యాధికారి ఏకాంబరంను ఆదర్శ ప్రిన్సిపాల్ పంబాల సదానందంయాదవ్ సత్కరించారు.



రామగుండం: కుందనపల్లి రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తయిన తర్వాత ఏర్పడిన గుంతలు పూడ్చాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. కుందనపల్లి గ్రామ సమీపంలో మూడు రైల్వే గేట్లు ఉన్నాయి. ఇందులో ప్రధాన రైల్వే గేటు (మూడు రైల్వే లైన్లు), ఇంధన డిపోలకు వెళ్లే రైల్వే ట్రాక్, గోదావరిఖని బైపాస్ రైల్వే లైన్ మూడు రైల్వే గేట్లను కలుపుతూ ఒకే లెవల్‌లో తారు రోడ్డు వేసేందుకు రైలు పట్టాలపై పాత రోడ్డు తవ్వి పెట్టారు. ఫలితంగా ట్రాక్‌పై నుంచి రాకపోకలు సాగించే క్రమంలో బైక్‌లు అదుపు తప్పుతున్నాయి. తారురోడ్డు పనులు పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

వకీల్‌పల్లి గని తనిఖీ


గనిలోకి వెళ్తున్న డీడీఎంఎస్ వెంకన్న

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని వకీల్‌పల్లి గనిని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ బానోతు వెంకన్న శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గనిలోకి వెళ్లి పనిస్థలాలను పరిశీలించారు. కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డీ పనిస్థలాలను పరిశీలించి రక్షణ చర్యలను తనిఖీ చేశారు. గని ప్రాజెక్ట్ అధికారి నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్‌కుమార్, గని మేనేజర్ రవికిరణ్, సర్వేయర్ రహమత్ అలీ ఉన్నారు.

గుండెపోటుపై అవగాహన కలిగి ఉండాలి


ఈసీజీ పరీక్షలు చేస్తున్న వైద్యులు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రస్తుత పరిస్థితుల్లో గుండెపోటు అనేది వయసుతో సంబంధం లేకుండా సాధారణమైందని, ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీ 18వ డివిజన్ హనుమాన్ నగర్ ఏరియాలోని జనతా గ్యారేజీలో శుక్రవారం మాజీ కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం వైద్యులు గుండెకు సంబంధించిన ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ప్రవీణ్, నాయకులు మూకిరి రాజు, రాంచందర్, శ్రీను, నరేందర్, పాషా, శ్రావణ్, శేఖర్ పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా సంతోష్


శుభాకాంక్షలు తెలుపుతున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని ఖిలావనపర్తి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా పోలు దాసరి సంతోష్‌ను ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ కమిషనర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులుగా మల్లెత్తుల సంతోష్, జక్కుల మానస, కసిపాక అశోక్, జంగిలి రాజు, సాగంటి సంతోష్, నూనె లక్ష్మిని నియమించినట్లు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ నియామక ఉత్తర్వుల్లో తెలిపారు. కాగా శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సంతోష్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి పాల్గొన్నారు.

రచ్చపల్లి పంచాయతీగా గెజిట్

మంథని: మండలంలోని బిట్టుపల్లి శివారులో ఏర్పాటు చేసిన పునరావాస కాలనీ రచ్చపల్లి గ్రామానికి పంచాయతీగా గెజిట్ జారీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సింగరేణి సంస్థ ఓసీపీ–2 విస్తరణలో భాగంగా రచ్చపల్లిలోని వ్యవసాయ భూములు, ఇళ్లను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. పునరావాసం కింద బిట్టుపల్లి శివారులోని సర్వే నం 372లో 77.20 ఎకరాల భూమిని గ్రామానికి కేటాయించారు. కాగా గ్రామపంచాయతీకి గెజిట్ నోటిఫికేషన్ రావడంతో మాజీ ప్రజాప్రతినిధులు కనవేన శ్రీనివాస్, మిర్యాల ప్రసాద్‌రావు, గుర్రం సదానందం, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులకు సన్మానం

సుల్తానాబాద్: అగ్నిపథ్ ఆర్మీకి ఎంపికైన యువకులను సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. గత డిసెంబరులో హైదరాబాద్‌లో జరిగిన అగ్నిపథ్ ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో సుల్తానాబాద్, గట్టెపల్లికి చెందిన ఎలవేని గణేశ్, కొడగని రాజేశ్, శీలం అభినయ్ వర్మ ఎంపికయ్యారు. సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, పీఈటీలు కల్వల వెంకటేశ్, రాకేశ్, సీనియర్ క్రీడాకారులు మధుకర్, రాకేశ్, అజయ్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్


ఇఫ్తార్‌లో పాల్గొన్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసిన వారితో కలిసి విందులో పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో శుక్రవారం ముస్లింలకు మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కోఆప్షన్ మాజీ సభ్యుడు ఇబ్రహీం, నాయకులు మునీర్, రజాక్, ఆడెపు రాజు, దూపం సంపత్ పాల్గొన్నారు.

ఐకేపీ సిబ్బందికి ప్రశంసా పత్రాలు

ఓదెల: ఓదెల ఐకేపీ సీసీలు మారెల్ల శ్రీనివాస్, రాజ్‌కుమార్‌కు హైదరాబాద్‌లో జరిగిన సెర్ప్ ఉద్యోగులకు శిక్షణలో నాన్‌ఫాం డైరెక్టర్ జాన్సన్ శుక్రవారం ప్రశంసా పత్రాలు అందజేశారు.